క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 9న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీజీ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. బొక్కలగడ్డ, శ్రీనగర్ కాలనీ, పోచమ్మకుంట, కమ్మరివాడ ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మడికొండ, రొట్టెబండ, టెక్ మహేంద్ర, తెలంగాణ పేపర్స్ ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే, వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ శెంకేశి మల్లికార్జున్ తెలిపారు. బాలాజీనగర్ కూడలి, దేశాయిపేట, ఎంహెచ్‌నగర్, లెనిన్ నగర్, వీవర్స్ కాలనీ, ఏనుమాముల, నజ్రత్ పుర, చింతల్, పుప్పాల గుట్ట, ఆదర్శనగర్, మధ్యకోట, తూర్పు కోట, పశ్చిమ కోట, వసంతపూర్, దూపకుంట ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గ్రూప్ -2 మాక్ టెస్ట్



కాజీపేట అర్బన్: హనుమకొండలోని బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్ -2 అభ్యర్థులకు సోమవారం మాక్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంపీవీ.ప్రసాద్ మాట్లాడుతూ అభ్యర్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు, పోటీ పరీక్షల్లో రాణించేందుకు బీసీ స్టడీ సర్కిల్‌లో ప్రతీ సోమ, మంగవారాల్లో టెస్టులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 150 మంది అభ్యర్థులు హాజరైనట్లు వివరించారు.

నాణ్యమైన విద్యనందించాలి



కాజీపేట అర్బన్: విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించాలని ప్రజా సంఘాల నాయకులు సూచించారు. కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను సోమవారం సందర్శించారు. విద్యాబోధన, వర్షాకాలంలో పాటించాల్సిన పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం అమలు, టాయిలెట్ల సౌకర్యాలను పరిశీలించి హెచ్‌ఎం మనోజ్‌కుమార్‌కు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు ఎలేందర్, డీబీఎఫ్ నాయకుడు సుంచు రాజేందర్, ఎమ్మార్పీఎస్ నాయకుడు జెరిపోతుల విల్సన్, కిరణ్‌కుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ దాస్ ఫౌండేషన్ కార్యదర్శిగా రాంబాబు



కాశోజీ సెంటర్: ఎం.నారాయణ దాస్ ఫౌండేషన్ కార్యదర్శిగా తిరునగరి రాంబాబును కార్యదర్శిగా ఎన్నుకున్నారు. రాంబాబు సేవలను గుర్తించి కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు పి.కృష్ణారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు తెలిపారు.

వక్కల కుమార్‌కు అవార్డు

కాశిబుగ్గ: దండోరా ఉద్యమ వీర అవార్డును నగరంలోని 18వ డివిజన్ క్రిస్టియన్ కాలనీకి చెందిన వక్కల కుమార్ మాదిగ అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన దండోరా రజతోత్సవాల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ నుంచి అవార్డు స్వీకరించారు.

వీడియో సాంగ్ రిలీజ్

ఖిలా వరంగల్: వరంగల్ రంగశాయిపేట ప్రాంతానికి చెందిన శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఆడెపు రవీందర్ రూపొందించిన 'కడచూపుకైనా వస్తావని' అనే వీడియో సాంగ్‌ను మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య సోమవారం రిలీజ్ చేశారు. కార్యక్రమంలో నటులు రామచందర్, కిరణ్‌కుమార్, గోపాల్, కనయ్య, కావటి స్వామి, ఐత రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల వితరణ



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హెచ్‌ఆర్‌ఎం విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ గోపు సుధాకర్ పుస్తకాలను సోమవారం వితరణ చేశారు. విద్యార్థుల ప్రయోజనార్థం ఆ విభాగం అధిపతి ప్రొఫెసర్ పెద్దమల్ల శ్రీనివాస్‌రావుకు అందజేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ యాదగిరిరావు, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ మోహన్ పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహానేత వైఎస్సార్‌కు నివాళి



వెంకట్రామ జంక్షన్‌లో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రకాశ్, నాయకులు



కాజీపేట చౌరస్తాలో పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్లు రవీందర్ యాదవ్, విజయశ్రీ



మడికొండ చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాశిబుగ్గ: పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి.. పేద ప్రజల గుండె చప్పుడు అని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ కొనియాడారు. వైఎస్సార్ జయంతి వేడుకలను వెంకట్రామ జంక్షన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగత్‌సింగ్ నగర్‌లో కాంగ్రెస్ నాయకుడు కూచన రవీందర్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ప్రభాకర్, సందెల లాజర్, గూడ శారద, జంగం రజిత, రామకృష్ణ, అన్వేష్, వేణు, జస్వీర్‌సింగ్, సదానందం, నాగరాజు, శ్రీనివాస్, రమ్య పాల్గొన్నారు.

కాజీపేట చౌరస్తాలో..

కాజీపేట: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను కాజీపేట చౌరస్తాలో సోమవారం జరుపుకున్నారు. పట్టణ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీ హాజరై కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి నివాళులర్పించారు. బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల సదానందం, సిరిల్ లారెన్స్, అజ్గర్, పి.మనోహర్, ఇప్ప శ్రీకాంత్, ఎం.జయాకర్ తదితరులు పాల్గొన్నారు.



కడిపికొండలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

మడికొండలో..

మడికొండ: కాజీపేట మండలం మడికొండ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాజీపేట మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పైడిపాల రఘుచందర్, కుర్ల మోహన్, బిల్ల రవీందర్, గుగ్రం అమర్‌నాథ్, వస్కుల శంకర్, బైరి లింగమూర్తి, కొంరయ్య, సాయిలు, వస్కుల భాస్కర్, శ్రీనివాస్, నాగరాజు, దువ్వ విజయ్, నీలం వేణుయాదవ్, కొప్పుల నవీన్‌యాదవ్, భిక్షపతి పాల్గొన్నారు.

కడిపికొండలో..

కాజీపేట అర్బన్: దివంగత సీఎం రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలోని బొడ్రాయి వద్ద సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నర్మెట వెంకటరమణ గౌడ్, కట్కూరి రమేష్, గంగుల శ్రీనివాస్‌రెడ్డి, రాము, రమేష్, బుచ్చిరెడ్డి, హరీశ్‌రెడ్డి, విజ్జగిరి, నర్మెట సుధాకర్, మధు, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలి



దీక్ష చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

హన్మకొండ: అంగన్‌వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, ఆయాలకు రూ.లక్ష చొప్పున రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్ద తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. దీక్షను రాగుల రమేష్ సంఘీభావం తెలిపి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులకు నష్టం కలిగించే జీఓ నంబర్ 10ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 40 ఏళ్లుగా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు సేవలు అందిస్తూ, వారి సంరక్షణ చూసుకుంటున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సరిగా లేదని విమర్శించారు. దీక్షలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాధ్యులు పి.మీన, పి.రజిత, జే.మమత, ఆర్.సరోజన, ఎం.మణెమ్మ, పి.సుగుణ, విజయమ్మ, జి.రాజమ్మ, టీ.కాంతమ్మ, కౌసల్య, పూలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న సుజాత

ఖిలా వరంగల్: నూతన చట్టాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని వరంగల్ షీ టీమ్ ఇన్‌స్పెక్టర్ సుజాత సూచించారు. వరంగల్ ఉర్సు గుట్ట జేఎస్ఎం హైస్కూల్ ప్రాంగణంలో షీ టీమ్, భరోసా సంయుక్త ఆధ్వర్యంలో చట్టాలు, నేరాలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, బాలికపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలని అన్నారు. ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై బాలికలు అవగాహన కలిగి ఉండాలన్నారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు వహించాలని చెప్పారు. సైబర్ నేరానికి గురైనట్లు గ్రహిస్తే వెంటనే 1930 నంబర్ కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఆపదలో ఉన్నప్పుడు 87126 85257, 87126 85142, 87126 85270 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో జేఎస్ఎం హెచ్‌ఎం శంకర్, అన్వర్, ఎస్సై విద్యాసాగర్, పీసీలు సూర్యనారాయణ, వంశీకృష్ణ, మహేష్, రజిత, సుమలత పాల్గొన్నారు.

అసైన్డ్ భూములపై నిర్ణయం తీసుకోవాలి



వినతిపత్రం ఇస్తున్న మహేందర్, నాయకులు

హన్మకొండ: అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చి అసైన్డ్ రైతులకు శాశ్వత హక్కులు కల్పించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ కోరారు. ఈమేరకు హనుమకొండలోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కను ఆదివారం రాత్రి కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసైన్డ్ భూముల చట్టం 1977ను రద్దు చేసి రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షలకు పైగా ఉన్న అసైన్డ్ భూములను అనుభవిస్తున్న వారికి పట్టాలు అందించాలని కోరారు. అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు కల్పించి పట్టా భూములుగా మారుస్తామని అసెంబ్లీ సాక్షిగా గతంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించి మాట తప్పారని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సందర్భంగా పేదలకు న్యాయం చేయాలని కోరారు. న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి సలహాదారుడు వేముల రమేష్, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, నాయకులు పోలెపాక మల్లేశం, మోరే ఐలయ్య పాల్గొన్నారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు



హన్మకొండ కల్చరల్: వరంగల్ భద్రకాళి దేవాలయాన్ని సోమవారం సాయంత్రం కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి దంపతులు, రాత్రి వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ ఈఓ శేషుభారతి, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. పూజల అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందించి, మహాదాశీర్వచనం అందజేశారు.

ఇన్‌స్పెక్టర్ వెంటనే క్షమాపణ చెప్పాలి



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

వరంగల్ లీగల్: న్యాయవాది పట్ల దురుసుగా ప్రవర్తించిన ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ వెంటనే క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కారులో తన కుటుంబ సభ్యులతో వెళ్తున్న న్యాయవాది వినయ్‌కుమార్‌ను శనివారం కాశిబుగ్గ వివేకానంద కాలనీ పెట్రోల్ బంక్ వద్ద ఆపి న్యాయవాదిపై దురుసుగా ప్రవర్తిస్తూ, అగౌరవంగా మాట్లాడిన ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌పై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ కోర్టు ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తీగల జీవన్‌గౌడ్, మహమ్మద్ ముదసిర్ అహ్మద్ ఖయ్యూమి, హనుమకొండ జనరల్ సెక్రటరీ రమేష్, వరంగల్ బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పెండ్యాల అనిల్ కుమార్, రాజ్‌కుమార్, విక్రమ్, హనుమకొండ బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అచ్యుత్ సుహాస్, అనిల్‌నాయక్, న్యాయవాదులు గంధం శివ, వేముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

'కడియం' పుట్టినరోజు వేడుకలు



లింగాలఘణపురం: స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్‌మనోహర్, నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, బిట్ల బాబు, ప్రవీణ్, అనిల్, భాస్కర్‌రెడ్డి, శంకరయ్య, మోహన్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న మంద శ్రీకాంత్

విద్యారణ్యపురి: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న కలెక్టరేట్‌ను ముట్టడించనున్నట్లు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్, జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో రూ.7,500ల కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఎక్కువ మంది ఎంఈఓలు లేక నిర్వహణ కుంటుపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని సూచించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పరిమళ, జిల్లా సహాయ కార్యదర్శి బీరెడ్డి జశ్వంత్, సాయి, రాకేశ్‌రెడ్డి, గణేష్, వంశీ పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వినతి

హన్మకొండ అర్బన్: జిల్లాలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకులాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్యను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బీరెడ్డి జశ్వంత్, మామునూరు గణేష్, సాయివంశీ, రాకేశ్‌రెడ్డి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

హన్మకొండ అర్బన్: నగరంలోని ఎస్ఎంహెచ్ (స్టూడెంట్స్ మేనేజ్‌మెంట్ హాస్టల్స్) విద్యార్థినుల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్యను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునీల్, బీఎస్ఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ కాడపాక రాజేందర్, టీజీవీపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మేడ రంజిత్‌కుమార్, టీఎస్ఎఫ్ సిటీ ప్రెసిడెంట్ నాగారం మణితేజ, ఎస్ఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు జన్రిపోతుల వంశీకృష్ణ, టీఎస్ఎఫ్ నాయకులు ఇసంపల్లి విజయ్, కోట నాగరాజు పాల్గొన్నారు.

జీఓ 81ని అమలు చేయాలి

హన్మకొండ అర్బన్: గత ప్రభుత్వ వీఆర్ఏలను రెగ్యులర్ చేస్తూ, కారుణ్య నియామకాలకు అనుమతిస్తూ జారీ చేసిన జీఓ నంబర్ 81, 85లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని జిల్లా వీఆర్ఏ జేఏసీ నాయకులు వేడుకున్నారు. ఈ మేరకు హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్యను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వీఆర్ఏ జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి



విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న మచ్చిక రాజు, ఉపాధ్యాయులు

ఖిలా వరంగల్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో వాటిని సాధించుకునేందుకు కృషి చేయాలని హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మచ్చిక రాజు సూచించారు. వరంగల్ శంభునిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఓరుగల్లు హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్టు సంరోహణ సహకారంతో పేద విద్యార్థులకు సోమవారం నోటుబుక్స్ పంపిణీ చేశారు. కంచ నవీన్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో కంచె కుమారస్వామి, లక్ష్మి దంపతులు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తాళ్లపల్లి ప్రకాశ్‌గౌడ్, ఉపాధ్యాయులు సిద్దేశ్వర్, దొంతి రఘు, వెంకటేశ్వర్లు, మార్గం నవీన్‌కుమార్, పవిత్ర, మమత, స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మచ్చిక ప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి నిధులు కావాలి

ఖిలా వరంగల్: ప్రభుత్వ రంగశాయిపేట డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని అభ్యుదయ సేవా సమితి, సామాజిక కార్యకర్త మండల పరశురాములు కోరారు. ఈమేరకు వరంగల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోమవారం శంభునిపేటలోని స్పీడ్‌పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో డిగ్రీ కళాశాల మంజూరైందని గుర్తుచేశారు. అయితే భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి



ధర్నా చేస్తున్న ఏబీఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు

విద్యారణ్యపురి: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం వర్తింపజేయాలని ఏబీఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ జంక్షన్‌లో సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, కేయూ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనాథ్, సాయికిరణ్, వెంకటేష్, రవి, నవ్య, లావణ్య, ప్రవళిక పాల్గొన్నారు.

గణేశుడి అలంకరణలో సంతాన లింగేశ్వర స్వామి



కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దేవాలయ ఆవరణలోని సంతాన లింగేశ్వరస్వామిని పండితులు సోమవారం శివగణేశుడి ఆకారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు ఐనవోలు రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో సంతాన లింగేశ్వరుడికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు జరిపించారు. మహాశివుడికి 21 లీటర్ల ఆవు పాలతో అభిషేకాలు చేశారు. శివుడిని గణపతిగా అలంకరించి సహస్రాదిక ఉండ్రాళ్లు, మోదకాలు, నారికేళ జలంతో నివేదించారు.

సంక్షిప్తంగా

కార్మికురాలి దుర్మరణం

వరంగల్ క్రైం: సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్మాణంలో ఉన్న భవనం మూడో అంతస్తు పైనుంచి కిందపడి భవన నిర్మాణ కార్మికురాలు దుర్మరణం చెందినట్లు సుబేదారి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సుహాని వాసినిక్ (19)ను ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వివరించారు. మృతురాలి నాన్నమ్మ భీమ్‌లత వాసినిక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గుర్తు తెలియని యాచకుడి మృతి

కాజీపేట: కాజీపేట రైల్వే జంక్షన్‌లోని ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపై గుర్తు తెలియని యాచకుడు సోమవారం మృతి చెందాడు. మృతదేహాన్ని ఎంజీఎం ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపర్చినట్లు పోలీసులు తెలిపారు.

వీరయ్యను కలిసిన టీఎల్‌హెచ్‌పీఎస్ నేతలు

హన్మకొండ: రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్యను తెలంగాణ లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు కలిశారు. హనుమకొండ కేఎల్ఎన్.రెడ్డి కాలనీలోని నివాస గృహంలో వీరయ్యను టీఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు బానోత్ నవీన్ నాయక్, పోరిక ఉదయ్ సింగ్ నాయక్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

హన్మకొండ: తెలంగాణ టూరిజం కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టూరిజం కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి కోరారు. టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పటేల్ రమేష్ రెడ్డిని హైదరాబాద్‌లో సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందించారు.

రోడ్డుపై వ్యాపారం చేస్తే చర్యలు

రామన్నపేట: సీకేఎం ఆస్పత్రి ఇరుకు రోడ్డుపై పాదచారులు సైతం నడవకుండా వ్యాపారం చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ హెచ్చరించారు. ఈమేరకు వరంగల్ హెడ్ పోస్టాఫీసు సమీపంలోని సీకేఎం ఆస్పత్రి రోడ్డును సిబ్బందితో కలిసి వ్యాపారులకు సోమవారం కౌన్సెలింగ్ ఇచ్చారు.

శంభునిగుడి పరిశీలన

ఖిలా వరంగల్: మధ్యకోటలోని స్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవాలయం రోడ్డుకు 6 ఫీట్ల దిగువన ఉంది. వర్షం వస్తే ఆలయ ప్రాంగణం చెరువుగా మారిపోతుంది. సామాజిక కార్యకర్త బైరబోయిన శివాజీ ఫిర్యాదు మేరకు బల్దియా ఈఈ శ్రీనివాస్‌రావు సందర్శించి పరిశీలించారు.

బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలు అందించాలి

నయీంనగర్: బీఎస్ఎన్ఎల్ 5జీని కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలని ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ జె.సంపత్‌రావు, బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ హనుమకొండ జిల్లా యూనియన్ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు సంజీవ్, సంపత్, బషీర్ అహ్మద్, గట్టుమల్లు, ఆంజనేయులు పాల్గొన్నారు.

గ్రీన్‌వుడ్ పాఠశాలలో ఎన్నికలు

హసన్‌పర్తి: హసన్‌పర్తిలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ కోసం ఎన్నికలు సోమవారం జరిగాయి.

ఎమ్మెల్యే శ్రీహరి జన్మదిన వేడుకలు



చిన్నారికి కేక్ తినిపిస్తున్న ఎంపీ డాక్టర్ కావ్య

హన్మకొండ చౌరస్తా: స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి 73వ జన్మదిన వేడుకలను హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఆయన నివాసంలో సోమవారం నిర్వహించారు. అతిథి, మల్లికాంబ మనోవికాస కేంద్రం దివ్యాంగుల మధ్య శ్రీహరి కూతురు, వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య కేక్ కట్ చేశారు. కడియం శ్రీహరికి క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ క్రికెట్ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి మార్నేని ఉదయభానురావు, సంఘం బాధ్యులు బండారి ప్రభాకర్, దండ్రే రమేష్, ఆగపాటి సుధాకర్, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే కడియంకు శుభాకాంక్షలు

హన్మకొండ: ఎమ్మెల్యే కడియం శ్రీహరికి టీఎస్ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కుల సంక్షేమానికి కృషి చేస్తా..



కాజీపేట: పద్మశాలి కులాభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని, అందరూ ఐక్యంగా ఉండి అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్నాల నరేందర్ అన్నారు. కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో సోమవారం జరిగిన సంఘం విస్తృత స్థాయి సమావేశంలో సంఘం బాధ్యులు గడ్డం భాస్కర్, తవటం రవీందర్, ఆడెపు రవీందర్, రాజు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా బచ్చు ఆనందం, కేదాసి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా పొట్టబత్తిని విజయ్, పోరండ్ల రమేష్, కోశాధికారిగా సత్కూరి సంతోష్ రాజు, కార్యదర్శులుగా రాజన్న, శోభన్ బాబు, ప్రచార కార్యదర్శిగా పులికంటి రాజేందర్‌తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.